# మొదటి మంత్రి స్థాయి భారత్-US వ్యూహాత్మక మరియు వాణిజ్య చర్చలు

సెప్టెంబర్ 18, 2015

మొదటి మంత్రి స్థాయి భారత్-US వ్యూహాత్మక మరియు వాణిజ్య చర్చలు (S&CD) 22 సెప్టెంబర్ 2015 న వాషింగ్టన్ లో జరగనున్నవి. అనేక రంగములలో ద్వైపాక్షిక సహకారము గూర్చిన వివరాలను సమగ్రముగా చర్చించటానికి ఇది సరి అయిన వేదిక.

భారత్ మరియు US మంత్రి-స్థాయి వ్యూహాత్మక చర్చలు జులై 2009 లో మొదలు పెట్టాయి. దీని తాలూకు మొదటి సమావేశము వాషింగ్టన్ DC లో జూన్ 2010 లో జరిగినది, ఆ తరువాతి సమావేశములు న్యూ ఢిల్లీ లో (2010), వాషింగ్టన్ DC లో (జూన్ 2012) మరియు న్యూ ఢిల్లీలో (జూన్ 2013 మరియు జులై 2014) లో జరిగాయి.

జనవరి 2015 లో జరిగిన US రాష్ట్రపతి బరాక్ ఒబామా పర్యటన లో ఈ భారత్ మరియు US వ్యూహాత్మక చర్చలను వ్యూహాత్మక మరియు వాణిజ్య చర్చలు గా పెంచాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది.

S&CD లో పాల్గొనే భారత్ డెలిగేషన్ కు విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ నేతృత్వం వహిస్తారు. ఈ డెలిగేషన్ లో కామర్స్ & ఇండస్ట్రి రాజ్య మంత్రి (ఇన్డిపెన్డంట్ చార్జ్) మరియు ఫైనాన్స్ మరియు కార్పొరేట్ అఫైర్స్ రాజ్య మంత్రి అయిన నిర్మలా సీతారామన్ మరియు విద్యుత్తు, బొగ్గు మరియు నూతన మరియు పునరుత్పాదక శక్తి రాజ్య మంత్రి (ఇన్డిపెన్డంట్ చార్జ్) పీయూష్ గోయల్ తో పాటు, అనేక భారత మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు కూడా వున్నారు.

US డెలిగేషన్ లో సెక్రెటరీ ఆఫ్ స్టేట్, జాన్ కేర్రి, సెక్రెటరీ ఆఫ్ కామర్స్ పెరి ప్రిట్జ్కర్ మరియు సెక్రెటరీ ఆఫ్ ఎనర్జి ఎర్నెస్ట్ మోనిజ్ వున్నారు. వారితో పాటు అన్నీ ఏజెన్సీ ల నుండి వున్నతాధికారులు పాల్గొంటారు.

S&CD లో, పరస్పర ఆసక్తి కలిగిన అనేక ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు విశ్వ సంబంధమైన అంశాలను ఇరు పక్షాలు చర్చిస్తాయి. భారత్ మరియు US మధ్య ద్వైపాక్షిక బంధము లోని అన్నీ అంశాల ను S &CD సమీక్షించటమే కాకుండా, వ్యూహాత్మక, రక్షణ మరియు భద్రత రంగము, శక్తి మరియు పర్యావరణము, శాస్త్ర మరియు సాంకేతిక మరియు అంతరిక్ష రంగాలు, ఆరోగ్య, విద్యా మరియు మానవ వికాస రంగము, మూడవ దేశము తో చర్చలు, ఆర్థిక మరియు రాజద్రవ్యము; ఇంకా వ్యాపారము మరియు పెట్టుబడులు వంటి రంగాలలో భవిష్యత్తు సహకారానికి సాధ్యమయే దారులు గుర్తిస్తుంది.

S&CD తో పాటు ఈ క్రింది ద్వైపాక్షిక చర్చా యంత్రాంగాలు కూడా జరుగుతాయి:

- భారత్-US ఎనర్జి డైలాగ్ అధికారి-స్థాయి సబ్ గ్రూప్ సమావేశము (సెప్టెంబర్ 17-18, 2015)
- భారత్-US కార్యదర్శి-స్థాయి ఆరోగ్య చర్చలు (సెప్టెంబర్ 17-18, 2015)
- భారత్-US మంత్రి స్థాయి ఎనర్జి డైలాగ్ (సెప్టెంబర్ 21, 2015)
- భారత్-US CEO ఫోరం (సెప్టెంబర్ 21, 2015)
- వాతావరణ మార్పు పై భారత్-US కార్యదర్శి-స్థాయి జాయింట్ వర్కింగ్ గ్రూప్ (సెప్టెంబర్ 21, 2015)